
ఓమ్ గం గణపతయే నమః






# కుబేరుడు అనగా

కుబేరుడు హిందూ పురాణాల ప్రకారం యక్షులకు రాజు. సిరి సంపదలకు అధిపతి. ధనపతి అని కూడా వ్యవహరిస్తూంటారు. ఉత్తరదిక్కుకు దిక్పాలకుడు. అలకాపురి నగరాధిపతి. ఇతడు విశ్రవసుని కుమారుడు.

కృతయుగంలో బ్రహ్మ పుత్రుడైన పులస్త్యుడు అనే బ్రహ్మర్షి ఉండేవాడు. ఈయన మేరు పర్వత ప్రాంతాన ఉన్న తృణబిందుని ఆశ్రమంలో నివసిస్తూ నిష్టతో తపమాచరించేవాడు.విహారం కోసం వచ్చే దేవకన్యలు, ఋషికన్యల

వలన పులస్త్యునికి తరచూ తపో భంగం కలుగుతుండేది. అందు

వలన వారిని అక్కడికి రాకుండా కట్టడి చేయడానికి వారిని ఆ ప్రదేశానికి రావద్దనీ, ఒకవేళ ఎవరైనా వచ్చి, తనని చూసినఎడల గర్భందాలుస్తారని శాపం విధిస్తాడు.



ఈ శాపం గురించి తెలియని తృణబిందుని కుమార్తె ఒకనాడు ఆశ్రమంలో ప్రవేశించి పులస్త్యుడుని చూడటం తటస్థించింది. వెంటనే గర్భం దాల్చింది. భయాందోళనలతో తండ్రి దగ్గరకు వెళ్ళి తలవాల్చి నిల్చొని ఉండగా, ఆయన తన దివ్య దృష్టితో జరిగింది తెలుసుకొని , ఆమెను పులస్త్యుని వద్దకు తీసుకువెళ్ళి స్వీకరించవలసినదిగా కోరగా, దయతో ఆమెను స్వీకరించి, ఆమె సేవలకు మెచ్చి,తనతో సమానమైన జ్ఞానం, శక్తి ఉన్న పుత్రుడు జన్మిస్తాడని ఆశీర్వదిస్తాడు. అలా పుట్టిన వాడే విశ్రవుడు (వేదాధ్యాయమును విన్నవాడు అని అర్ధం) . ఇతనిని విశ్రవబ్రహ్మ అని కూడా పిలుస్తారు. తన తండ్రితో అన్ని విషయాలలో సమానమై, నిత్యం తపస్సు చేసుకుంటూ ఉండేవాడు.యుక్తవయస్కుడైన విశ్రవునికి, భరధ్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని ఇచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికీ పుట్టినవాడే వైశ్రవణుడు. ఈ వైశ్రవణుడే విశ్రవ కుమారుడు కుబేరుడు. కుబేరుడు చిన్నతనం నుండీ శివభక్తి తత్పరుడు.

కుబేరుని జనన సంబంధిత విషయాలు శ్రీశివపురాణంలో సూత మహర్షి శౌనకాది మునులకి చెప్తున్నట్లు వస్తుంది. పూర్వము కాంపిల్య నగరములో యజ్ఞదత్తుడు, సోమిదమ్మ అనే బ్రాహ్మణ దంపతులు ఉండేవారు. వేద వేదాంగములు, శాస్త్ర పురాణాలు అన్నిటిలో ప్రావీణ్యత ఉన్న యజ్ఞదత్తుడు రాజాదరణ పొంది, రాజగురువు గా నియమింపబడ్డాడు. వీరి ఏకైక సంతానం గుణనిధి.


ఓమ్ గం గణపతయే నమః






# కుబేరుడు అనగా

కుబేరుడు హిందూ పురాణాల ప్రకారం యక్షులకు రాజు. సిరి సంపదలకు అధిపతి. ధనపతి అని కూడా వ్యవహరిస్తుంటారు. ఉత్తరదిక్కుకు దిక్పాలకుడు. అలకాపురి నగరాధిపతి. ఇతడు విశ్రవసుని కుమారుడు.

కృతయుగంలో బ్రహ్మ పుత్రుడైన పులస్త్యుడు అనే బ్రహ్మర్షి ఉండేవాడు. ఈయన మేరు పర్వత ప్రాంతాన ఉన్న తృణబిందుని ఆశ్రమంలో నివసిస్తూ నిష్టతో తపమాచరించేవాడు.విహారం కోసం వచ్చే దేవకన్యలు, ఋషికన్యల వలన పులస్త్యునికి తరచూ తపో భంగం కలుగుతుండేది. అందు వలన వారిని అక్కడికి రాకుండా కట్టడి చేయడానికి వారిని ఆ ప్రదేశానికి రావద్దనీ, ఒకవేళ ఎవరైనా వచ్చి, తనని చూసినఎడల గర్భందాలుస్తారని శాపం విధిస్తాడు.



ఈ శాపం గురించి తెలియని తృణబిందుని కుమార్తె ఒకనాడు ఆశ్రమంలో ప్రవేశించి పులస్త్యుడుని చూడటం తటస్థించింది. వెంటనే గర్భం దాల్చింది. భయాందోళనలతో తండ్రి దగ్గరకు వెళ్ళి తలవాల్చి నిల్చొని ఉండగా, ఆయన తన దివ్య దృష్టితో జరిగింది తెలుసుకొని , ఆమెను పులస్త్యుని వద్దకు తీసుకువెళ్ళి స్వీకరించవలసినదిగా కోరగా, దయతో ఆమెను స్వీకరించి, ఆమె సేవలకు మెచ్చి,తనతో సమానమైన జ్ఞానం, శక్తి ఉన్న పుత్రుడు జన్మిస్తాడని ఆశీర్వదిస్తాడు. అలా పుట్టిన వాడే విశ్రవుడు (వేదాధ్యాయమును విన్నవాడు అని అర్థం) . ఇతనిని విశ్రవబ్రహ్మ అని కూడా పిలుస్తారు. తన తండ్రితో అన్ని విషయాలలో సమానమై, నిత్యం తపస్సు చేసుకుంటూ ఉండేవాడు.యుక్తవయస్కుడైన విశ్రవునికి, భరధ్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని ఇచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికీ పుట్టినవాడే వైశ్రవణుడు. ఈ వైశ్రవణుడే విశ్రవ కుమారుడు కుబేరుడు. కుబేరుడు చిన్నతనం నుండీ శివభక్తి తత్పరుడు.

కుబేరుని జనన సంబంధిత విషయాలు శ్రీశివపురాణంలో సూత మహర్షి శౌనకాది మునులకి చెప్తున్నట్లు వస్తుంది. పూర్వము కాంపిల్య నగరములో యజ్ఞదత్తుడు, సోమిదమ్మ అనే బ్రాహ్మణ దంపతులు ఉండేవారు. వేద వేదాంగములు, శాస్త్ర పురాణాలు అన్నిటి లో ప్రావీణ్యత ఉన్న యజ్ఞదత్తుడు రాజాదరణ పొంది, రాజగురువు గా నియమింపబడ్డాడు. వీరి ఏకైక సంతానం గుణనిధి.